పోలింగ్ కేంద్రాల్లో అన్ని వసతులు కల్పించాలి

ధర్మారం (బీ)లో సిబ్బందికి సూచనలు చేస్తున్న అదనపు కలెక్టర్ కిరణ్‌కుమార్

డిచ్‌పల్లి, మే 10 : పోలింగ్ కేంద్రాల్లో అన్ని వసతులు కల్పించాలని బూత్ లెవల్ ఆఫీసర్లను అదనపు కలెక్టర్ కిరణ్‌కుమార్ ఆదేశించారు. మండలంలోని ధర్మారం(బీ) గ్రామంలోని ఉన్నత పాఠశాల, గ్రామ పంచాయతీలో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రాలను ఆయన పరిశీలించారు. ఆయన వెంట ఏఆర్ఐ ప్రభు, పంచాయతీ కార్యదర్శి రాజలింగం, బీఎల్వోలు ఉన్నారు.

బాల్య వివాహాలు చట్ట విరుద్ధం

ధర్పల్లి, మే 10 : బాల్యవివాహాలు చేయడం చట్ట విరుద్ధమని, ప్రతి ఒక్కరూ మహిళలు, బాలల రక్షణ చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని ఐసీడీఎస్ సూపర్‌వైజర్ బుజ్జి అన్నారు. మండలకేంద్రంలోని ఎన్టీఆర్ కాలనీలో ఉన్న అంగన్‌వాడీ కేంద్రంలో మహిళలకు హక్కులు, చట్టాలపై చిత్రప్రదర్శన ద్వారా శుక్రవారం అవగాహన కల్పించారు. కార్యక్రమంలో బాల రక్ష సిబ్బంది జ్యోత్స్న, స్రవంతి, అంగన్‌వాడీ టీచర్లు పాల్గొన్నారు.

పుట్టినరోజే చివరిరోజు..

- అనారోగ్యంతో సొసైటీ చైర్మన్ మృతి

సారంగాపూర్, మే 10 : నిజామాబాద్ సొసైటీ చైర్మన్ ఎలిసాని శేఖర్‌రెడ్డి శుక్రవారం అనారోగ్యంతో మృతిచెందాడు. కొన్ని నెలలుగా అనారోగ్యంతో బాధపడుతున్న ఆయనను కుటుంబీకులు చికిత్స నిమిత్తం హైదరాబాద్‌లోని ఓ ప్రైవేట్ దవాఖానలో చేర్పించారు. చికిత్స పొందుతూ శుక్రవారం మృతిచెందినట్లు కుటుంబీకులు తెలిపారు. గతేడాది మే 28న సొసైటీ చైర్మన్‌గా శేఖర్‌రెడ్డి బాధ్యతలు స్వీకరించారు. ఆయనకు భార్య, ఇద్దరు కుమారులు ఉన్నారు. పుట్టినరోజే మృతిచెందడంతో గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి.

విద్యుత్‌షాక్‌తో రైతు మృతి

సిరికొండ, మే 10 : మండలంలోని వర్జిన్ తండాకు చెందిన బదావత్ రవి (42) విద్యుత్‌షాక్‌తో మృతిచెందాడు. ఎస్సై రమేశ్ కథనం ప్రకారం.. రవి శుక్రవారం ఉదయం తన పొలంలోని బోరుమోటరుకు కనెక్షన్ ఇచ్చేందుకు ట్రాన్స్‌ఫార్మర్‌ను బంద్‌చేసేందుకు స్తంభంపైకి ఎక్కాడు. ఈ విషయం తెలియక అదే గ్రామానికి చెందిన బానవత్ గణపతి ట్రాన్స్‌ఫార్మర్‌ను ఆన్ చేయడంతో విద్యుత్‌షాక్‌తో రవి స్తంభంపైనే మృతిచెందాడు. మృతుడి భార్య లలిత ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నామని ఎస్సై తెలిపారు.

వేసవి బేస్‌బాల్ శిక్షణ శిబిరం పరిశీలన

సిరికొండ, మే 10 : మండలంలోని సత్యశోధక్ పాఠశాలలో జిల్లా స్పోర్ట్స్ అథారిటీ ఆధ్వర్యంలో కొనసాగుతున్న వేసి బేస్‌బాల్ శిక్షణ శిబిరాన్ని సాఫ్ట్‌బాల్ అసోసియేషన్ జిల్లా ప్రధానకార్యదర్శి మార్కంటి గంగామోహన్, బేస్‌బాల్ జిల్లా కోచ్ అనికేత్ శుక్రవారం పరిశీలించారు. క్రీడాకారులకు పలు సూచనలు చేశారు.

బేస్‌బాల్‌లో సత్యశోధక్ పాఠశాల విద్యార్థులు రీజినల్ చాంపియన్‌షిప్‌గా నిలవడంపై అభినందించారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ నర్సయ్య, పీఈటీలు అనిల్, సంతోష్, విద్యార్థులు పాల్గొన్నారు.

క్రీడాసామగ్రి అందజేత

డిచ్‌పల్లి, మే 10 : మండలంలోని మాదాపూర్‌లో వాలీబాల్ క్యాంప్‌ను యువజన క్రీడా అధికారి ముత్తెన్న శుక్రవారం పరిశీలించాఉ. క్రీడాకారులకు వాలీబాల్ సామగ్రిని అందజేశారు. వాలీబాల్ కోచ్ వెంకటేశ్, విజేత యూత్ సభ్యులు, క్రీడాకారులు పాల్గొన్నారు.

నిజామాబాద్ స్పెషల్ జ్యుడీషియల్ మెజిస్ట్రేట్ ఫర్ మొబైల్ జడ్జిగా చైతన్య అగారి నియమితులయ్యారు. ఆమెను లీగల్‌సర్వీసెస్ డిఫెన్స్ కౌన్సిల్స్ సభ్యులు శుక్రవారం కలిసి శుభాకాంక్షలు తెలిపారు. – వినాయక్‌నగర్, మే 10

బీఆర్ఎస్ నాయకుల ప్రచార జోరు

బాజిరెడ్డిని గెలిపించాలని కోరుతూ ఇంటింటికీ వెళ్లి ప్రచారం

ఖిల్లా డిచ్‌పల్లిలో నాయకులతో కలిసి ప్రచారం చేస్తున్న ధర్పల్లి జడ్పీటీసీ బాజిరెడ్డి జగన్

సులేమాన్‌నగర్‌లో ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు పోచారం సురేందర్‌రెడ్డి

డిచ్‌పల్లి/ ధర్పల్లి/ సారంగపూర్/ సిరికొండ /ఇందల్వాయి/ రుద్రూర్/ చందూర్, మే 10 : బీఆర్ఎస్ నిజామాబాద్ ఎంపీ అభ్యర్థి బాజిరెడ్డి గోవర్ధన్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరుతూ.. నాయకులు, కార్యకర్తలు జిల్లావ్యాప్తంగా జోరుగా ప్రచారం చేస్తున్నారు. ఇంటింటికీ తిరుగుతూ, కరపత్రాలు పంచుతూ, బీఆర్ఎస్ హయాంలో చేపట్టిన అభివృద్ధి, అమలు చేసిన సంక్షేమ పథకాలను వివరిస్తున్నారు.

డిచ్‌పల్లి మండలంలోని కమలాపూర్, బీబీపూర్, బీబీపూర్ తండా, డిచ్‌పల్లి ఖిల్లా, డిచ్‌పల్లి రైల్వేస్టేషన్ ప్రాంతాల్లో ధర్పల్లి జడ్పీటీసీ బాజిరెడ్డి జగన్ ఆధ్వర్యంలో ప్రచారం నిర్వహించారు. ఉపాధి కూలీలతో మాట్లాడి, బాజిరెడ్డి గోవర్ధన్‌కు ఓటు వేయాలని కోరారు. జడ్పీటీసీ దాసరి లక్ష్మీనర్సయ్య, సీనియర్ నాయకులు శక్కరికొండ కృష్ణ, నల్లవెల్లి సాయిలు, పద్మారావు, నడ్పన్న, సుందర్, ఒడ్డెం నర్సయ్య, గుడాల లింగం, శంకర్, నయూం, ఫైజల్‌పాషా, నయూమ్, యూసుఫ్, గంగాధర్, అంజయ్య, గిరి, బాలేకర్ ప్రవీణ్, అసది రవీందర్, సూదం కాంతరావు, పాషా, సాయిలు, బక్కన్న పాల్గొన్నారు.

ధర్పల్లి మండలంలోని గోవిందప్పల్లిలో ఉపాధిహామీ కూలీల వద్దకు వెళ్లి బీఆర్ఎస్ నాయకులు ప్రచారం చేశారు. రూరల్‌లో బాజిరెడ్డి చేసిన అభివృద్ధిని వివరించారు. కార్యక్రమంలో ఎంపీపీ నల్ల సారిక, రైతుబంధు సమితి జిల్లా సభ్యుడు, మండల కన్వీనర్ పీసు రాజ్‌పాల్‌రెడ్డి, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు మహిపాల్ యాదవ్, హన్మంత్‌రెడ్డి, శంకర్‌నాయక్ పాల్గొన్నారు.

రూరల్ మండలంలోని రాంనగర్‌లో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు మీసాల మధుకర్‌రావు, బొల్లెంక గోపాల్‌రెడ్డి ఆధ్వర్యంలో ప్రచారం చేశారు. మాజీ ఎంపీటీసీ స్వామి, మాజీ సర్పంచ్ మెట్టు అశోక్, నాయకులు సుదర్శన్, వేణు, అజ్జత్ పాల్గొన్నారు.

సిరికొండ మండలంలోని దూప్యాతండాలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు నారవోయిన శ్రీనివాస్, వైస్ ఎంపీపీ తోట రాజన్న, రాజేందర్ ఉపాధి కూలీల వద్దకు వెళ్లి ప్రచారం చేశారు. సిరికొండ గ్రామంలో మాజీ సర్పంచ్ ఎన్నం రాజిరెడ్డి, దూవ్వురి సంతోష్, బాల్‌రాజు, అన్సార్ ఆధ్వర్యంతో ప్రచారం చేశారు.

ఇందల్వాయి మండలంలోని తిర్మన్‌పల్లి, గంగారాం తండా, వెంగళ్‌పాడ్ తండాలో ఎంపీపీ రమేశ్‌నాయక్ ఆధ్వర్యంలో ప్రచారం చేశారు. వైస్ ఎంపీపీ భూసాని అంజయ్య, మండల అధ్యక్షుడు దాసు, సీనియర్ నాయకులు పాశం కుమార్, ఆరెట్టి రఘు, శ్రీనివాస్, ఎంపీటీసీలు దాసు, సుధాకర్ పాల్గొన్నారు.

జహీరాబాద్ బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి గాలి అనిల్‌కుమార్‌ను గెలిపించాలని కోరుతూ రుద్రూర్ మండలం బొప్పాపూర్, సులేమాన్‌నగర్‌లో బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు పోచారం సురేందర్‌రెడ్డి ప్రచారం చేశారు. ఈవీఎం ప్యాలెట్‌ను చూపుతూ ఓటు వేసే విధానాన్ని వివరించారు. కారుగుర్తుకే ఓటు వేసి గెలిపించాలని కోరారు. జడ్పీటీసీ నారోజి గంగారాం, మాజీ సర్పంచ్ ఖాదర్, దస్తగిరి, అఖిల్, ఖుద్రత్, హబీబ్‌ఖాన్ పాల్గొన్నారు. చందూర్‌లో బీఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడు ప్యారం అశోక్, నాయకులతో కలిసి ఇంటింటికీ వెళ్లి ప్రచారం చేశారు. కారుగుర్తుకే ఓటు వేయాలని కోరారు.

మోసపూరిత కాంగ్రెస్‌ను ఓడిద్దాం

బోధన్, /మోర్తాడ్/రెంజల్/బోధన్ రూరల్/ఆర్మూర్‌టౌన్/మాక్లూర్, మే10: బోధన్ పట్టణంలోని 15వ వార్డులో చక్రేశ్వర శివమందిరం మాజీ చైర్మన్ బీర్కూర్ శంకర్ (బుజ్జి) ఆధ్వర్యంలో నాయకులు ఇంటింటా ప్రచారం నిర్వహించారు. బీఆర్ఎస్ అభ్యర్థి బాజిరెడ్డి గోవర్ధన్‌ను గెలిపించాలని ఓటర్లను కోరారు. తట్టికోట్‌లో మాజీ కౌన్సిలర్ రుద్ర సత్యనారాయణ ఆధ్వర్యంలో ప్రచారం నిర్వహించారు. మోసపూరిత కాంగ్రెస్‌ను ఓడిద్దామని కమ్మర్‌పల్లి, మోర్తాడ్ మండలాల్లో బీఆర్ఎస్ నాయకులు పిలుపునిచ్చారు. శుక్రవారం గ్రామాల్లో ఇంటింటికి ప్రచారం నిర్వహించారు. రెంజల్ మండలంలోని కందకుర్తి, రెంజల్, సాటాపూర్ తదితర గ్రామాల్లో బీఆర్ఎస్ నాయకులు జోరుగా ప్రచారం నిర్వహిస్తున్నారు. కందకుర్తి ఎంపీటీసీ అసద్‌బేగ్, సాటాపూర్ మాజీ సర్పంచ్ వికార్‌పాషా, అకం సంతోష్, తిరుపతి రాము, మోసిన్‌బేగ్, రాందాస్ తదితరులు పాల్గొన్నారు. బోధన్ మండలం భవానీపేట్ గ్రామంలో బీఆర్ఎస్ నాయకులు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. పార్టీ నాయకులు భవానీపేట్ శ్రీనివాస్, లక్ష్మణ్, హన్మంతు తదితరులు పాల్గొన్నారు. ఆర్మూర్ పట్టణంలోని 19వ వార్డులో బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు పోల సుధాకర్ ఆధ్వర్యంలో పార్టీ నాయకులు గడపగడపకూ తిరుగుతూ ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. మాక్లూర్ మండల కేంద్రంలో బీఆర్ఎస్ నాయకులు ఎంపీ అభ్యర్థి బాజిరెడ్డి గోవర్ధన్‌కు మద్దతుగా ఇంటింటా ప్రచారం నిర్వహించారు. మాజీ సర్పంచ్ అశోక్‌రావు, పార్టీ నాయకులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ పాలనలో ప్రజలకు కష్టాలు

ప్రచారం నిర్వహిస్తున్న మాజీ ఎమ్మెల్యే జీవన్‌రెడ్డి

ఆర్మూర్‌టౌన్, మే10: ఆలూర్ మండలంలోని మిర్దాపల్లి గ్రామంలో ఉపాధి హామీ కూలీల వద్దకు వెళ్లి మాజీ ఎమ్మెల్యే జీవన్ రెడ్డి శుక్రవారం ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. కాంగ్రెస్ ఐదు నెలల పాలనలో ప్రజలు, రైతులు అనేక ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. అబద్ధపు హామీలతో కాంగ్రెస్ పార్టీ అధికారాన్ని చేజిక్కుందని, లోక్‌సభ ఎన్నికల్లో మరోసారి మోసపోయి గోస పడవద్దన్నారు. గత సీఎం కేసీఆర్ రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో తీసుకువెళ్లారని అన్నారు. జిల్లా అభివృద్ధి చెందాలంటే ఎంపీగా బాజిరెడ్డి గోవర్ధన్‌ను భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఐదేండ్లలో అర్వింద్ చేసిందేమీలేదు..

- అందుకే మోదీ పేరుమీద ఓట్లడుగుతున్నడు
- హామీలను తుంగలోకి తొక్కిన కాంగ్రెస్
- నిజామాబాద్ బీఆర్ఎస్ అభ్యర్థి బాజిరెడ్డి గోవర్ధన్

సమావేశంలో మాట్లాడుతున్న బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి బాజిరెడ్డి గోవర్ధన్

ఖిల్లీవాడి, మే 10: ఐదేండ్లు ఎంపీగా ఉన్న అర్వింద్ జిల్లాకు చేసిందేమీలేదని, అందుకే ఈ ఎన్నికల్లో మోదీ పేరుచెప్పి ఓట్లు అడుగుతున్నాడని బీఆర్ఎస్ అభ్యర్థి బాజిరెడ్డి గోవర్ధన్ అన్నారు. జిల్లా కేంద్రంలోని కోటగల్లీలో అర్బన్ మాజీ ఎమ్మెల్యే బిగాల గణేశ్‌తో కలిసి శుక్రవారం ఇంటింటా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. అనంతరం కోటగల్లీ గోనెరెడ్డి కల్యాణ మండపంలో కార్యకర్తలతో నిర్వహించిన సన్నాహక సమావేశంలో మాట్లాడారు. మాయమాటలు చెబుతూ టైంపాస్ చేసే బీజేపీ అభ్యర్థి అర్వింద్‌కు మరోసారి ఓటు వేస్తే ప్రజలు నష్టపోతారని అన్నారు. అబద్ధపు హామీలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ.. వాటిని అమలుచేయకుండా తుంగలో తొక్కిందని మండిపడ్డారు. హామీలతో మోసం చేసిన బీజేపీ, కాంగ్రెస్ పార్టీలకు గుణపాఠం చెప్పాలని పిలుపునిచ్చారు.

కాంగ్రెస్‌ను ప్రజలు నమ్మే పరిస్థితిలేదు
- అర్బన్ మాజీ ఎమ్మెల్యే జిగాల

అబద్ధాలు, అమలుకు సాధ్యంకాని హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్‌పార్టీని ప్రజలు నమ్మే పరిస్థితిలేదని అర్బన్ మాజీ ఎమ్మెల్యే బిగాల గణేశ్‌గుప్తా అన్నారు. రుణమాఫీ దేవుడెరుగు.. నాలుగు నెలలుగా రైతుబంధు ఎందుకు ఇవ్వలేదో సీఎం రేవంత్ చెప్పాలని ప్రశ్నించారు. గ్రామాల్లో విద్యుత్, తాగునీటి సమస్యలతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం నాలుగునెలల్లో ఐటీ రంగాన్ని సర్వనాశనం చేసిందని మండిపడ్డారు. ఐటీ ఉద్యోగులు మళ్లీ కేసీఆర్ రావాలని కోరుకుంటున్నారని తెలిపారు. ప్రజల కోసం పనిచేసే బీఆర్ఎస్ అభ్యర్థి బాజిరెడ్డి గోవర్ధన్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. సమావేశంలో నగర మేయర్ దండు నీతూకిరణ్, నుడా మాజీ చైర్మన్ ప్రభాకర్‌రెడ్డి, నాయకులు సుజిత్ సింగ్ ఠాకూర్, సత్యప్రకాశ్, రవిచందర్, కార్పొరేటర్ ధర్మపురి, చింతకాయల రాజు, తుమ్మ నాగభూషణం, సాప మోహన్ పాల్గొన్నారు.

నేటి నుంచి మద్యం, కల్లు దుకాణాలు బంద్

శక్కర్‌నగర్, మే 10: పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా ఈనెల 11న సాయంత్రం నుంచి 14వ తేదీ ఉదయం 10 గంటల వరకు మద్యం దుకాణాలు, కల్లు విక్రయ కేంద్రాలు బంద్ పాటించాలని బోధన్ ఎక్సైజ్ సీఐ పవన్ గౌడ్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఎన్నికల కమీషన్ ఆదేశాల మేరకు బోధన్ ఎక్సైజ్‌శాఖ పరిధిలోని బార్లు, వైన్స్‌లు, కల్లు విక్రయ కేంద్రాలు ఈ నిబంధన పాటించాలని, లేని పక్షంలో చట్టపరంగా చర్యలు చేపడతామని హెచ్చరించారు.

70 క్వింటాళ్ల రేషన్ బియ్యం సీజ్

వినాయక్‌నగర్, మే 10 : జిల్లాకేంద్రంలో రెండు వాహనాల్లో అక్రమంగా తరలించేందుకు సిద్ధంగా ఉన్న రేషన్ బియ్యాన్ని అధికారులు శుక్రవారం పట్టుకున్నారు. హైదరాబాద్ సివిల్ సప్లయీస్ ఎన్‌ఫోర్స్‌మెంట్, టాస్క్‌ఫోర్స్ ప్రత్యేక టీములు పక్కా సమాచారం మేరకు దాడులు చేసి 70 క్వింటాళ్ల రేషన్ బియ్యాన్ని పట్టుకున్నారు. ప్రత్యేక బృందాల అధికారులు ఓఎస్డీ శ్రీధర్‌రెడ్డి, స్పెషల్ ఆఫీసర్స్ సుదర్శన్‌రెడ్డి, శ్రీనివాస్, లక్ష్మయ్య తదితరులు ఉన్నారు.

బసవేశ్వరుడి విగ్రహావిష్కరణ

విగ్రహావిష్కరణలో పాల్గొన్న పోచారం శ్రీనివాసరెడ్డి, సోమాయప్ప మహరాజ్

కోటగిరి / రుద్రూర్, మే 10 : పొతంగల్ మండలం సుంకినిలో మహాత్మా బసవేశ్వర జయంతిని పురస్కరించుకొని ఏర్పాటు చేసిన ఆయన విగ్రహాన్ని మాజీ స్పీకర్, ఎమ్మెల్యే పోచారం శ్రీనివాసరెడ్డి శుక్రవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా పోచారం మాట్లాడుతూ.. కుల రహిత సమాజం కోసం బసవేశ్వరుడు కృషిచేశారని, ఆయన ఆశయాలకు అనుగుణంగా నడుచుకోవాలని అన్నారు. అనంతరం అన్నదాన కార్యక్రమం చేపట్టారు. కార్యక్రమంలో బిచ్కుంద మహరాజ్ సోమాయప్ప, సిద్ధ లింగప్ప మహరాజ్, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు పోచారం సురేందర్‌రెడ్డి, జడ్పీటీసీ సభ్యుడు శంకర్‌పటేల్, జడ్పీ కోఆప్షన్ సభ్యుడు సిరాజ్, మండల కన్వీనర్ ఎజాజ్‌ఖాన్, హమీద్, సుంకిని మాజీ సర్పంచ్ మాధవ్‌రావు, రాజేందర్, భగవంత్‌రావు, సాయిలు, సంజీవ్ కలేనూర్ భీంరావు, సంపత్, వీఆర్ దేశాయ్, విజయ్‌పటేల్, కొల్లూర్ హరి పాల్గొన్నారు.

ధర్పల్లి మండల కేంద్రంతోపాటు పలు గ్రామాల్లో శుక్రవారం ఈదురుగాలులతో కూడిన జోరు వర్షం కురిసింది. దీంతో ఒక్కసారిగా వాతావరణం చల్లబడింది. దమ్మన్నపేట, దుబ్బాక, మైలారం తదితర గ్రామాలకు వెళ్లే రోడ్లపై చెట్టు నేలకొరిగాయి. కొన్ని రోజులుగా ఎండల తీవ్రత, ఉక్కపోతతో అల్లాడుతున్న ప్రజలకు వర్షంతో ఉపశమనం కలిగింది. – ధర్పల్లి, మే 10

జిల్లాకేంద్రంలో వరుణ్ మోటార్స్‌లో మారుతీ సుజుకీ ఫోర్త్ జనరేషన్ స్విఫ్ట్ కారును జిల్లా ట్రాన్స్‌ఫోర్ట్ అధికారి ఉమామహేశ్వర్‌రావు శుక్రవారం ఆవిష్కరించారు. మొదటి రెండు కార్లను మురళీకృష్ణ, సయ్యద్‌అలీ రహమాన్‌కు అందజేశారు. అత్యాధునిక ఫీచర్లతో రూ. 6.48 లక్షల నుంచి ప్రారంభ ధర ఉన్నదని జనరల్ మేనేజర్ రమణగుప్తా, ఏజీఎం సుమన్, సేల్స్ మేనేజర్ అశోక్ తెలిపారు. – ఖిల్లీవాడి, మే 10

బాజిరెడ్డి గోవర్ధన్‌కు మద్దతుగా నిలవాలి

బషీరాబాద్‌లో మాట్లాడుతున్న మున్నూరుకాపు జిల్లా ప్రతినిధులు

మోర్తాడ్, మే10: బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి బాజిరెడ్డి గోవర్ధన్ గెలుపు కోసం నిజామాబాద్ జిల్లా మున్నూరుకాపులంతా బాసటగా నిలవాలని ఆ సంఘం జిల్లా ప్రతినిధులు కోరారు. శుక్రవారం కమ్మర్‌పల్లి మండలంలోని బషీరాబాద్ గ్రామంలో మున్నూరుకాపు సంఘ సభ్యులతో సమావేశమై వారు మాట్లాడారు. మున్నూరుకాపు బిడ్డ, అందరికీ అందుబాటులో ఉంటూ సేవలను అందించిన బాజిరెడ్డిని గెలిపించుకోవాల్సిన అవసరం ఉందన్నారు. కార్యక్రమంలో ఆ సంఘం జిల్లా ప్రతినిధులు అవారి రమేశ్, లక్ష్మీనర్సయ్య, ఆకుల రాజారెడ్డి, లింబాద్రి, సత్యగంగన్న, మాజీ సర్పంచ్ సక్కారం అశోక్, నారాయణ, నెల్ల రమేశ్, అప్పయ్య, మోహన్ తదితరులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం

నవీపేట, మే 10: మండల కేంద్రంలోని ఓ నిరుపేద వృద్ధురాలి అంత్యక్రియలు నిర్వహించేందుకు శుక్రవారం బీఆర్ఎస్ నాయకులు ఆర్థిక సాయం చేశారు. పార్టీ నాయకుడు హరినాంసింగ్ తల్లి శుక్రవారం అనారోగ్యంతో మృతి చెందింది. నిరుపేద కుటుంబం కావడంతో పార్టీ మండల అధ్యక్షుడు నర్సింగ్‌రావు, పార్టీ సీనియర్ నాయకుడు తెడ్డు పోశెట్టి తమ వంతుగా ఆర్థిక సాయం చేశారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు సూరిబాబు, లోకం నర్సయ్య తదితరులు పాల్గొన్నారు.

జామతోట దగ్ధం

నవీపేట,మే 10: శాఖాపూర్ శివారులో జామ తోటతోపాటు గందం చెట్లు దగ్ధమై రూ. 8 లక్షల ఆస్తి నష్టం వాటిల్లింది. బినోలా గ్రామానికి చెందిన రిటైర్డ్ ఉపాధ్యాయుడు గంగాధర్ శాఖాపూర్ శివారులో ఐదెకరాల్లో జామతోటను ఐదేండ్లుగా సాగు చేస్తున్నాడు. అంతర పంటగా అర ఎకరంలో గంధం చెట్లు పెంచుతున్నాడు. గురువారం రాత్రి సమీప ప్రాంతంలో గుర్తు తెలియని రైతు వరి మొదళ్లకు నిప్పు పెట్టాడు. ఆనిప్పు జామతోటకు అంటుకుంది. జామతోటతోపాటు గంధం చెట్లు దగ్ధమయ్యాయి.

ఓటమి భయంతో బీఆర్ఎస్‌పై దాడులు

వేల్పూర్, మే 10: ఓటమి భయంతో బీఆర్ఎస్ నాయకులపై దాడులు నిర్వహిస్తున్నట్లు పార్టీ మండల కన్వీనర్ నాగధర్ శుక్రవారం ఒక ప్రకటనలో విమర్శించారు. బైంసా పట్టణంలో ఇటీవల పర్యటించిన కేటీఆర్‌పై దాడి చేయడం సరికాదని పేర్కొన్నారు. ఎంపీ ఎన్నికల్లో ఓడిపోతామనే భయంతో కాంగ్రెస్, బీజేపీ నాయకులు బీఆర్ఎస్‌పై విమర్శలు చేయడమే కాకుండా దాడులు చేస్తున్నారని ఆరోపించారు.

ఇసుక అక్రమ రవాణాదారుడికి జరిమానా

బోధన్, మే 10: ఇసుకను అక్రమంగా రవాణాచేసిన సాలూర మండలం కేంద్రానికి చెందిన బిల్ల అభినయ్ (24)కి బోధన్‌లోని జూనియర్ ఫస్ట్‌క్లాస్ మేజిస్ట్రేట్ కోర్టు జరిమానా విధిస్తూ శుక్రవారం తీర్పు ఇచ్చింది. 2019 జూన్‌లో ప్రభుత్వ అనుమతులు లేకుండా సాలూర మండలం ఖాజాపూర్ శివారులోని మంజీరా నది నుంచి బొలేరో వాహనంలో బిల్ల అభినయ్ ఇసుక తరలించారు. ఎడపల్లి మండలం జాన్కంపేట్ వద్ద ఆవామనం పోలీసులకు పట్టుబడింది. ఎడపల్లి పోలీసులు వాహనంతోపాటు డ్రైవర్ అభినయ్, ఆ వాహనం యజమాని అభినయ్ తండ్రి బిల్ల హన్మాండ్లుపై కేసు నమోదుచేశారు. కోర్టు విచారణ జరుగుతుండగా అభినయ్ తండ్రి మృతి చెందాడు. అభినయ్‌పై నేరం రుజువుకావడంతో రూ.2,500 జరిమానా విధిస్తూ న్యాయమూర్తి సాయిశివ తీర్పు ఇచ్చారు. జరిమానా చెల్లించకపోతే నెలరోజుల సాధారణ జైలుశిక్షను అనుభవించాల్సి ఉంటుందని ఆ తీర్పులో పేర్కొన్నారు.

రైల్వేగేట్‌ను ఢీకొని ఒకరికి గాయాలు

ఎడపల్లి, మే 10: మండల కేంద్రంలో శుక్రవారం ద్విచక్రవాహనం రైల్వే గేట్‌ను ఢీకొని ఓ వ్యక్తి తలకు తీవ్ర గాయాలయ్యాయి. స్థానికుల తెలిపిన వివరాల ప్రకారం.. మండల కేంద్రానికి చెందిన కుర్మె మల్లయ్య(40) ద్విచక్రవాహనంపై నయాబాద్‌కు వెళ్తున్నాడు. అదే సమయంలో రైలు రావడంతో గేట్ కీపర్ గేట్ వేశాడు. గేట్ మూసేలోగా రైల్వేలైన్ దాటేందుకు మల్లయ్య ప్రయత్నించగా గేట్‌ను ఢీకొని తలకు తీవ్రగాయాలయ్యాయి. స్థానికులు అంబులెన్స్‌లో జిల్లా ప్రభుత్వ దవాఖానకు తరలించారు.

నమస్తే తెలంగాణ CLASSIFIEDS క్లాసిఫైడ్స్

LOSS OF PASSOPORT
★I, Dhanpal Pranay Kumar S/o. Dhanpal Surya Narayana H.No.7-2-62, Marwadigally, Nizamabad (Pin 503001) have lost my Original Passport Bearing No. **E1187596** while we are shifting our home Materials to our ware house, Nizamabad. If anyone found it, please inform me above address Cont: 92469 36676.
NTZ-5994

LOSS OF PASSOPORT
★I, Dhanpal Vihas S/o. Dhanpal Pranay Kumar H.No.7-2-62, Marwadigally, Nizamabad (Pin 503001) have lost my Original Passport Bearing No. **P3798337** while we are shifting our home Materials to our ware house, Nizamabad. If anyone found it, please inform me above address Cont: 92469 36676.
NTZ-5994

LOSS OF PASSOPORT
★I, Dhanpal Anitha W/o. Dhanpal Pranay Kumar H.No.7-2-62, Marwadigally, Nizamabad (Pin 503001) have lost my Original Passport Bearing No. **G6796444** while we are shifting our home Materials to our ware house, Nizamabad. If anyone found it, please inform me above address Cont: 92469 36676.
NTZ-5994

CHANGE OF NAME
★I, **YALLA LAXMI W/O. YALLA MOHAN REDDY**, R/o.H.No.1-68/1, Pochampally, Velpoor (D) Nzb. Changed my name as **YALLA LAXMI BAI**
NTZ-324805

LOSS OF PASSOPORT
★I, Dhanpal Spoorthi D/o. Dhanpal Pranay Kumar H.No.7-2-62, Marwadigally, Nizamabad (Pin 503001) have lost my Original Passport Bearing No. **H7945397** while we are shifting our home Materials to our ware house, Nizamabad. If anyone found it, please inform me above address Cont: 92469 36676.
NTZ-5994

CHANGE OF NAME
★I, **ODDAM GANGARAM S/O. ODDAM KANCHETTY**, R/o. H.No.4-69, Doodgeon, Mendora, (D) Nzb. Now Changed my name as **ODDAM DEVANNA**
NTZ-324805

CHANGE OF NAME
★I, **YALLA MOHAN S/O. YALLA SAYAREDDY**, R/o. H.No.1-68/1, Pocham-pally, Velpoor, (D) Nzb Changed my name as **YALLA MOHAN REDDY.**
NTZ-324805

RECRUITMENT
★**Pen, Pencil Company, Educated,** Unemployed Girls/Boys, Male/Female, House Wife Earn 24500-64500 Packing Work at Home 9034548725, 9728230253
NT-3277

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

పోలింగ్ కేంద్రాల పరిశీలన

బాల్కొండ/రెంజల్, మే 10: లోక్‌సభ ఎన్నికల్లో భాగంగా జిల్లా ఎన్నికల పరిశీలకురాలు ఎలిస్‌వజ్ ఆర్ శుక్రవారం బాల్కొండ మండలంలోని శ్రీరాంపూర్, చిట్టా